బెంగాల్‌లో వంద సీట్లను దొంగిలించారు

సీఎం పదవికి రాజీనామా చేసేది లేదు

టీయంసీ అధినేత్రి మమత బెనర్జీ

వెబ్ డెస్క్, బతుకమ్మ :పశ్చిమ బెంగాల్ లో మేం ఓడిపోలేదు.. గెలిచాం అని టీయంసీ అధినేత్రి మమత బేనర్జీ అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఫలితాల తరువాత మంగళ వారం మమత బేనర్జీ మీడియా ముందుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో వంద సీట్లను దొంగిలించారని అన్నారు. బిజేపి ఈసీ కుట్రవల్లే ఫలితాలు తారుమారు అయ్యాయని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం అని సీఇసీ జ్ఞానేష్ కుమార్ అతి పెద్ద విలన్ అని విమర్శించారు. తాను బెంగాల్ సీయం పదవికి రాజీనామా చేయను అన్నారు. అందు కు లోక్ భవన్ కు పోను.. గవర్నర్ కు రాజీనామా ఇవ్వను అన్నారు. నిన్నటి రోజున ఫలితాల సమయంలో స్ట్రాంగ్ రూంకు వేలితో తనను కడుపులో తన్ని గెంటేశారని ఆరోపణలు చేశారు. త్రుణముల్ కాంగ్రెస్ ఇండియా కూటమి లోనే ఉందని అన్నారు. ఫలితాల తరువాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫోన్ చేశారని దిది తెలిపారు. ఇండియా కూటమిగా బిజేపి ఓట్ల చోరీపై పోరాడుతామని అన్నారు. ఒక్క బెంగాల్ రాష్ట్రం లోనే సర్ పేరిట 90 లక్షల ఓట్లను తొలిగిం చారని అది అమిత్ షా, మోడి కన్నుసన్నులలో జరిగిందన్నారు.

పంట మార్పిడి విధానాలపై నివేదిక సమర్పించిన రైతు కమిషన్

హైదరాబాద్, బతుకమ్మ :పంట మార్పిడి విధానాలపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ (రైతు కమిషన్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్ నివేదికను సమర్పించింది. కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి నేతృత్వంలో సభ్యులు మంగళవారం జూబ్లీ హిల్స్ లో ముఖ్యమంత్రి ని కలిసి నివేదిక అందజేశారు. పంట మార్పిడిపై రైతుల్లో అవగాహన కల్పించడం, లాభదాయక వ్యవసాయ విధానాలపై ప్రభుత్వం సమగ్ర మైన చర్చ జరపాలని భావిస్తోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు. పంట మార్పిడి విధానాలపై శాసనసభలో ప్రత్యేకంగా చర్చ చేపట్టి అందరి అభిప్రాయాలను తీసుకుంటామని అన్నారు. పంట మార్పిడిపై మరింత లోతుగా అధ్యయనం చేసి నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని సీఎం కమిషన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, రైతు కమిషన్ సభ్యులు రాములు నాయక్, సునీల్, రాంగోపాల్ రెడ్డి, జి.గంగాధర్, కేవీ నర్సింహా రెడ్డి, సీహెచ్ వెంకన్న యాదవ్, ఎ.భవాని ఉన్నారు.

నగల చోరికి పాల్పడి పరారైన దుండగుల బైక్ ధర్మపురిలో లభ్యం

కరీంనగర్, బతుకమ్మ :కరీంనగర్ పియంజె జ్యువెలరీ చోరీ కేసు దర్యాప్తులో పోలిసులకు కీలక పురోగతి లభించింది. నిందితులు పరారైన పల్సర్ బైక్‌ను ధర్మపురి పట్టణంలోని గోదావరి తీరంలో పోలీసులు గుర్తించారు. బైక్‌కో పాటు సమీపంలోనే హెల్మెట్‌ను కూడా వదిలివెళ్లినట్లు సమాచారం. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుల కదలికలను ట్రాక్ చేస్తున్న పోలీసులు, గోదావరి తీర ప్రాంత గ్రామాలతో పాటు అటవీ పరిసరాల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈనెల 3న కరీం నగర్ జిల్లా కేంద్రంలోని పియంజే జ్యూవలరీ షాపులో ఐదుగురు ఆగంతకులు చోరీకి పాల్పడిన విషయం తెలిసిందే. నగల షాపులో సిబ్బందిపై కాల్పులు జరిపి కిలోన్నర బంగారు ఆభరణాలతో రెండు బైక్ ల పై పరారీ అయిన విషయం తెలిసిందే. ఒక పల్సర్ బైక్ పై ముగ్గురు, అపాచీ బైక్ పై ఇద్దరు పరారీ అయిన సీసీ టీవీ పుటేజీని రాజీవ్ రహదారిపై గుర్తించిన విషయం విధితమే. పీయంజే జ్యూవలరీ షాపులో జరిగిన చోరిని పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. 12 టీంలతో అనాటి నుంచి గాలింపు చర్యలు చేపట్టారు. కానీ ఆగంతకులు చిక్కలేదు. అందులో ఒక పల్సర్ బైక్ గోదావరి తీరంలో దొరకడంతో వారు నదిదాటి పారిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. ఒక బైక్ దొరకగా, మరో బైక్ సమీపంలో ఎక్కడైనా వదిలేసి ఇతర వాహనాలలో రెండు రాష్ట్రాల సరిహద్దు గుండా పరారీ అయ్యారనే కోణంలో పోలీసు లు దర్యాప్తు చేస్తున్నారు. అంతర్ రాష్ట్ర సభ్యుల ముఠా తుపాకులతో కాల్పులు జరిపి నగలతో పరారీ కావడంపై ప్రతిపక్షాలు భద్రత వైఫల్యాలపై దుమ్మెత్తిపోసాయి. డిజీపీ సివి ఆనంద్ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని పొరుగు జిల్లాల పోలీస్ అధికారుల సమన్వయంతో కేసును చేధించే పనిలో పడ్డారు. ఇతర రాష్ట్రాల పోలీసుల సహాయంతో నగల షాపు చోరీ కేసును కొలిక్కి తెచ్చే పనిలో పడ్డారు.

అగ్రకుల ఆధిపత్య వర్గాలకు సేవ చేసే బానిసలుగా జీవిస్తున్నారు

93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు న్యాయం జరగాలి

డా. విశారాదన్ మహారాజ్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్రంలో అగ్రకుల ఆధిపత్య వర్గాలకు సేవ చేసే బానిసలుగా, మట్టి మనుషులుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీలు జీవిస్తున్నారని, వారి జీవితమేంటో వారికే తెలియకుండానే వారి జీవితాన్ని ముగిస్తున్నారని డాక్టర్ విశారాదన్ మహారాజ్ అన్నారు. భారత రాజ్యాంగం చెప్పినట్లుగా ఎవరి కుల జనాభా ఎంత ఉన్నదో వారికంతా వాటా కావాలి అంతే ఆత్మగౌరవంతో బతకాలి అనే రాజ్యాంగ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో పోరాటం నడుస్తోంది. ఈ పోరాటంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ గ్రౌండ్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, డీఎస్పీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు పది శాతం లేని రెడ్డి, కమ్మల చేతిలో నిజామాబాద్ బందీ అయిందని వారి చేతుల్లోనే భూమి, రాజ్యం, సంపద ఉందని.. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలంతా చైతన్యంతో బతుకుతూ వారి వాటా కోసం పోరాటం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. మొన్నటి ప్రభుత్వం జనాభా లెక్కలు ప్రకారం జిల్లాలో అగ్రకులాలైన రెడ్డి, కమ్మలు ఏడు శాతం లేరని, కానీ మొత్తం సంపద, రాజ్యం, భూమి వాళ్ళ చేతుల్లోనే పెట్టుకొని నోట్లో మట్టే కొట్టడం జరుగుతుందన్నారు. దీన్ని ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సభ స్ఫూర్తితో రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఇదే స్థాయిలో సభలు నిర్వహిస్తామని, ఖచ్చితంగా మున్ముందు పెద్ద పెద్ద పోరాటాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి, బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాసాల వినోద్ యాదవ్, రీజినల్ ఇన్చార్జిలు సుమన్, జిల్లా నాయకులు ప్రేమ్, మహిపాల్, అన్ని జిల్లాల జేఏసీ నాయకులు, రాష్ట్ర ప్రతినిధులు, జిల్లాలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు.

రాష్ట్రంలో పలు అదనపు కలెక్టర్‌ల బదిలీలు

GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Revenue Department – Telangana Civil Services (Pre.Pr.) Rules, 2024 – Transfers and Postings – Additional Collectors and Special Grade Deputy Collectors and Deputy Collectors – Orders – Issued.

REVENUE (SERVICES.I) DEPARTMENT

G.O.Ms.No.240, Dated: 04.05.2026

***

ORDER:

The following transfers and postings are hereby notified with immediate effect, on administrative grounds:

NOTIFICATION

Sl. No.	Name & Designation Sarvsarve	Presently working as	Posted as
(1)	(2)	(3)	(4)
1.	B. Hari Singh, Additional Collector	Waiting for posting	Additional Collector (Revenue), Suryapet
2.	K.S. Madhuri, Additional Collector	Additional Collector (Revenue), Gangadhara	Special Collector, MCHG, Hanamkonda
3.	G. Vijay Lakshmi, Additional Collector	Deputation in HMDA	Additional Collector (Revenue), Peddapalli
4.	Ch. Vaghu Nisha, Special Grade Deputy Collector	DRO, Kamareddy	Additional Collector (Revenue), Gadwal
5.	P.L. Sangeetha, Special Grade Deputy Collector	DRO, Kangareddy	Additional Collector (Revenue), Sangareddy
6.	K. Hanumanthu Naik, Special Grade Deputy Collector	Waiting for posting	Special Collector, MCHG, Warangal
7.	N. Surya Prakash, Special Grade Deputy Collector	SDC, UCC, Hyderabad	DRO, Wanaparthy
8.	Ch. Venkateshwarlu, Special Grade Deputy Collector	DRO, Sircilla	DRO, Jangaon
9.	P. Anupama Kumari, Special Grade Deputy Collector	Waiting for posting	DRO, Bhupalpally
10.	S. Prabhavathi, Special Grade Deputy Collector	Deputation in Sports Authority of Telangana (SATS), Hyderabad	DRO, Bhadradri Kothagudem
11.	U. Kalpa Devi, Special Grade Deputy Collector	Deputation in Greater Warangal Municipal Corporation (GWMC), Hyderabad	DRO, Sircilla
12.	Zubeduinna Begum, Special Grade Deputy Collector	Deputation in Minorities Welfare Department	DRO, Mahabubabad
13.	D. Venu, Special Grade Deputy Collector	Additional Collector (Revenue), Peddapalli	DRO, Ashtabal
14.	K. Sravanthi, Deputy Collector	Waiting for posting	DRO, Ashtabal
15.	C. Rajeshwari, Special Grade Deputy Collector	Deputation in Minorities Welfare Department	DRO, Narayanpet

హైదరాబాద్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదనపు కలెక్టర్ ల బదిలీలపై కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు అదనపు కలెక్టర్ లను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 27 మందిని ట్రాన్స్ ఫర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన వారిలో అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు ఉన్నారు. వెయిటింగ్ లో ఉన్న బి.హరిసింగ్ ను సూర్యపేట అదనపు కలెక్టర్ గా బదిలీ చేశారు. సంగారెడ్డి అదనపు కలెక్టర్ ఆర్ డి మాధురినీ నల్గొండ స్పెషల్ కలెక్టర్ గా నియమించారు. హెచ్ఎండిఎలో డిప్యూటేషన్ పై పని చేస్తున్న అదనపు కలెక్టర్ డి.రాజ్య లక్ష్మిని పెద్ద పల్లి అదనపు కలెక్టర్ గా పంపించారు. కామారెడ్డి డీఆర్ఓ సీహెచ్.మదుమోహన్ ను గద్వాల్ అదనపు కలెక్టర్ గా నియమించారు. వెయిటింగ్ లో ఉన్న వి.హనుమా నాయక్ ను వరంగల్ స్పెషల్ కలెక్టర్ గా పంపించారు. హైదరాబాద్ ఎస్ డీసీలో ఉన్న ఎం.సూర్య ప్రకాష్ ను వనపర్తి డీఆర్ఓగా ట్రాన్స్ ఫర్ చేశారు. సిరిసిల్ల ఆర్డీవో సీహెచ్.వెంకటేశ్వర్లును జనగామ డీఆర్ఓగా బదిలీ చేశారు. వెయిటింగ్ లో ఉన్న బి.వసంత కుమారిని భూపాలపల్లి డీఆర్వోగా నియమించారు. హైదరాబాద్ ఎస్ ఏటీజీలో పని చేస్తున్న ఎస్.పద్మావతిని భద్రాద్రి కొత్త గూడెం డీఆర్వోగా పంపించారు. జీహెచ్ఎంసీలో పని చేస్తున్న వి.రమాదేవిని సిరిసిల్ల డీఆర్వోగా బదిలీ చేశారు. మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ లో పని చేస్తున్న జుబేదీ ఉన్నీసా బేగంను మహబుబాబాద్ డీఆర్వో గా ట్రాన్స్ ఫర్ చేశారు. పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణును అసిఫాబాద్ డీఆర్వోగా నియమించారు. వెయిటింగ్ లో ఉన్న బి.ప్రవంతి ని ఆదిలాబాద్ డీఆర్వోగా పంపించారు. మైనార్టీ వెల్ఫేర్ లో పని చేస్తున్న ఎస్.రాజేశ్వర్ ని నారాయణపేట డీఆర్ వో గా బదిలీ చేశారు. హౌసింగ్ డిపార్ట్ మెంట్ లో ఉన్న కె.శ్రీనివాస్ ను హన్మకొండ డీఆర్వోగా బదిలీ చేశారు. మహబుబ్ నగర్ స్పెషల్ కలెక్టర్ గా ఉన్న ఎల్.రమేష్ ను నారాయణ పేట ఆర్డీవో గా ట్రాన్స్ ఫన్ చేశారు. కుడాలో డిప్యూటేషన్ పై పని చేస్తున్న రవీందర్ రెడ్డిని బాన్సువాడ ఆర్డీవోగా నియమించారు. టీజిఎస్ డబ్ల్యూఆర్ఈఐలో పని చేస్తున్న బి.గీతను నిజామాబాద్ డీఆర్ఓగా పంపించారు. సివిల్స్ సప్లయ్స్ లో పని చేస్తున్న జి.అంబాదాస్ ను మెదక్ డీఆర్ఓగా ట్రాన్స్ ఫర్ చేశారు. డిప్యూటేషన్ పై హోచ్ఎండిలో పని చేస్తున్న ఎం.పద్మల ను ఉట్నూరు ఆర్డీవో గా బదిలీ చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్స్ లో పని చేస్తున్న ఎం.విజయ కుమారి బోధన్ ఆర్డీవో గా నియమితులయ్యారు. దేవరకొండ ఆర్డీవో ఎస్.రమణా రెడ్డిని మిర్యాలగూడ ఆర్డీవో గా ట్రాన్స్ ఫర్ చేశారు. రెరా లో పని చేస్తున్న దొనకంటి రవీందర్ ను కాటారం ఆర్డీవోగా ట్రాన్స్ ఫర్ చేశారు. టీడీఆర్ఆర్ఈఐఎస్ లో ఉన్న ఎన్.రాజేందర్ రెడ్డి ని సిరిసిల్ల ఆర్డీవో గా పంపించారు. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లో పని చేస్తున్న కె.ఎస్.బి.కుమారి ని వేములవాడ ఆర్డీవోగా నియమించారు. హెచ్ఎండీలో డిప్యూటేషన్ పై పని చేస్తున్న పి.పద్మ ప్రియను దేవరకొండ ఆర్డీవో గా బదిలీ చేశారు.

రైతుల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

జుక్కల్, బతుకమ్మ :రైతుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇది ప్రజా ప్రభుత్వం అని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. జుక్కల్ మండల కేంద్రంలో మంగళవారం ఆయిల్ ఫామ్ తోటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పంటను పరిశీలించారు. ఉద్యాన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటలపై రైతులతో ముఖాముఖి మాట్లాడి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటలు నాటిన తరువాత సుమారు నాలుగు సంవత్సరాల నుంచి దిగుబడి ప్రారంభమై, ఆర్థిక లాభాలు క్రమంగా పెరుగుతాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తరణతో వచ్చే లాభాలను తెలియజేసి, రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి

సాధించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం ఆయిల్ ఫామ్ వేసిన రైతులను సన్మానించారు.